జిల్లా సాఫ్ట్‌బాల్ క్రీడాకారులతో అథ్లెటిక్ సెక్రటరీ శరత్‌చంద్ర

ఉత్సాహంగా

ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 8 : ఆర్మూర్‌లో ఈనెల 15, 16వ తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళల, మెదక్‌లో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న సీనియర్ పురుషుల సాఫ్ట్‌బాల్ టోర్నీలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక స్టేడియం మైదానంలో ఎంపికలు నిర్వహించారు. ఎంపికలను జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి శరత్‌చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులకు కోదలేదని, ఎంతో మంది రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో ప్రతిభ చాటి జిల్లా జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కోచ్ సాధిక్‌అలీ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, రాఘవేందర్, మేరిపుష్ప, కవిత, రాములమ్మ, క్రీడాకారులు సన్నీ, పాల్, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పర్యటన

మహ్మదాబాద్, అక్టోబర్ 8 : సోమవారం ఉమ్మడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు పెంట్యా నాయక్, భిక్షపతి తెలిపారు. గండీడ్ మండలంలో వెన్నాచేడ్, లింగాయిపల్లి, చిన్నవార్వల్, పెద్దవార్వల్, రంగారెడ్డిపల్లి, జంగంరెడ్డిపల్లి, తువ్వగడ్డతండా, పరగులతండా, మహ్మదాబాద్ మండలంలోని జూలపల్లి, మంగంపేట్, చిన్నాయిపల్లి తదితర గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, బీటీ రోడ్ల ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగి ఈ కార్యక్రమాలకు ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఉమ్రాయాత్రికుడికి సన్మానం

ఉమ్రాయాత్రికుడిని సన్మానిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 8 : పవిత్ర ఉమ్రాయాత్రకు వెళ్తున్న డాక్టర్ షాజర్‌ను ఆదివారం పట్టణ పరిధిలోని ఎదిర 4వ వార్డులో గల జామియ మసీదులో సన్మానించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్‌హకీం మాట్లాడుతూ పవిత్ర ఉమ్రా యాత్రకు అవకాశం రావడం అదృష్టమని, మక్కా, మదీనా జిల్లా, రాష్ట్ర, దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో హఫేజ్ ఫిరోజ్, మౌజాన్ బాబా, ట్రెజరర్ అజీజుల్లా, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

■ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ■ ఇండ్ల పట్టాలు పంపిణీ

భూత్పూర్ : అన్నాసాగర్‌లో ఇండ్ల ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

భూత్పూర్/దేవరకద్ర, అక్టోబర్ 8 : గ్రామాల్లో అభివృద్ధి కాంక్షతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నాసాగర్‌లో దేవరకద్ర మండలం డోకూరు గ్రామం 2వ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీనివాసులుతోపాటు మారో 30మంది ఎమ్మెల్యే ఆల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడాలేని పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్ రెడ్డి, నాయకుడు శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాల పంపిణీ

చిన్నచింతకుంట మండలం ఏదులాపూర్ గ్రామానికి చెందిన వారికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి 38 మంది మహిళలకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం ద్వారా 15మందికి మంజూరైన ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు సొంతిల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోటరాము, ఎంపీటీసీ యాకోబు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే ఆల

మూసాపేట, అక్టోబర్ 8 : మండలంలోని అచ్చాయిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించారు. అచ్చాయిపల్లిలో శంకుస్థాపనకు వెళ్లిన ఎమ్మెల్యే ఆల అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఆసక్తిగా పరిశీలించారు. సర్పంచ్ చంద్రశేఖర్ తెలంగాణ ప్రభుత్వం

అచ్చాయిపల్లిలో జరిగిన అభివృద్ధిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతో తమ గ్రామం పంచాయతీ ఏర్పాటు జరిగిందని, తర్వాత చిన్న గ్రామం అయినా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆల ఆస్తకిగా పరిశీలించారు. అందుకు సర్పంచ్‌ను అభినందిస్తూ, ప్రతి గ్రామంలో ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రాజోలిలో యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 8 : కౌకుంట్ల మండలం రాజోలిలో సర్పంచ్ కృష్ణవేణి, ఎంపీటీసీ కిష్టన్న, ఎంపీడీవో శ్రీనివాస్, అలాగే చిన్నచింతకుంట మండలం మద్దూర్‌లో సర్పంచ్ అంజనమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా సామగ్రిని ఆయా గ్రామాల యువకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలోని క్రీడాకారుల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, రామకృష్ణ, తిరుపతిరెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్, మన్నెంకొండ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా నగదును తరలిస్తే సీజ్ చేస్తాం

● జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు హెచ్చరిక

జడ్చర్లటౌన్, అక్టోబర్ 8 : ఎలాంటి ఆధారాలు లేకుండా వాహనాల్లో పెద్ద మొత్తంలో నగదును తరలిస్తే సీజ్ చేస్తామని సీఐ రమేశ్‌బాబు అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పోలీసు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా రెండు రోజుల కిందట మన్సూర్‌దాబా వద్ద ఓ కారులో రూ.10లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నామని, అలాగే ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ వ్యక్తి వద్ద రూ.3లక్షలు నగదు పట్టుబడిందని తెలిపారు. పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకొని ఆదాయపన్ను శాఖాధికారులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు నగదుకు సంబంధించి ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకపోతే నగదును సీజ్ చేస్తామని సీఐ చెప్పారు.

పండుగలకు సర్కారు కానుక

జడ్చర్ల : కుర్వగడ్డపల్లిలో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

జడ్చర్ల, అక్టోబర్ 8 : దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రభుత్వం బీదప్రజలకు చీరలను పంపిణీ చేస్తుందని సర్పంచ్ బాల సుందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్ల మండలంలోని కుర్వగడ్డపల్లిలో సర్పంచ్ బాల సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ పండగను సంబురంగా జరుపుకునేందుకే సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను అందిస్తున్నారని పేర్కొన్నారు. పండగపూట మహిళలు ఆనందంగా ఉండాలనే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా చీరలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు.

కొంరెడ్డిపల్లిలో చీరలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

గండీడ్‌లో..

గండీడ్, అక్టోబర్ 8 : తెలంగాణలో మహిళల సంక్షేమానికి తెలంగా ణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొంరెడ్డిపల్లిలో, పెద్దవార్వల్‌లో మహిళలకు బతకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు లలిత, ప్రభాకర్‌రెడ్డి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

PLOT FOR SALE
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

WANTED
★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794